
జ్యోతినగర్ : 20వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌కుమార్


జ్యోతినగర్ : రామగుండంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు

# ఇదే ఉద్యమ స్ఫూర్తితో ఓటు వేయండి

కోల్‌సిటీ, నవంబర్ 25: సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పదేళ్ల కిందటి ఉద్యమ స్ఫూర్తితో తరలి వచ్చిన ప్రజలు అదే ఉత్సాహంతో ఈ నెలన కారు గుర్తుకు ఓటు వేయాలని 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ కోరారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ సభ విజయవంతంపై శనివారం డివిజన్ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు డివిజన్ ప్రజలంతా ఇళ్లకు తాళం వేసి మూకుమ్మడిగా తన వెంట సీఎం సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.


కోల్‌సిటీ : స్థానికులకు కృతజ్ఞతలు తెలుపుతున్న కార్పొరేటర్ ఇంజపురి పులేందర్

**విస్తృతంగా బీఆర్ఎస్ ప్రచారం**

జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 25: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు. 20వ డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో జెన్‌కో క్వార్టర్స్ పోస్టాఫీస్ లైన్‌లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 30వ బూత్‌లోని సబ్‌స్టేషన్ ఏరియా, ముబారక్‌నగర్, అంగడిబజార్‌లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు షేక్ బాబుమియా, షేక్ ఇంతియాజ్, తిరుపతి, గణేశ్, శ్రీను, సారయ్య, మల్లేశ్, జస్వంత్, రాజు, సద్దాం, సంతోష్, సుందిల్ల కుమారి, షహెదాభాను, కే కోమల, రేణుక, స్వాతి, కే లక్ష్మి, తిరుపతి, అతారుద్దీన్, వేణుగోపాల్, రమేశ్, సతీశ్, సాయికృష్ణ, అశ్వంత్, ప్రణయ్, సరిత, శోభారాణి, షాహేదా, లక్ష్మి, శకుంతల, శైలజ, చంద్రకళ ఉన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 25: పట్టణంలోని శాంతినగర్‌లో 39వ డివిజన్‌లో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నల్లాల ప్రణీత్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు గడప గడపకు తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ ఎల్కపల్లి మాజీ ఉపసర్పంచ్ చిలుముల నాగరాజు, నాయకులు నీలి రాజ్‌కుమార్, పూస కార్తీక్, కొట్టే రాఘు, రవికిరణ్, దుర్గాప్రసాద్, వేణు, యోగి, హరీశ్ ఉన్నారు.


అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి పూజలు చేస్తున్న చిన్నారులు

## అల్ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు

సుల్తానాబాద్, నవంబర్ 25 : సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం చిన్నారులతో కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడారు. ప్రతి పండుగ విశిష్టతను తెలిపేందుకు విద్యార్థులతో తమ విద్యాసంస్థల్లో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో దాత్రీ దామోదర తులసీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన పూజ విధానం ఆకట్టుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలిక పై యువకుడి అఘాయిత్యం

- **నిర్భయ కేసు నమోదు..**
  **నిందితుడి అరెస్టు**

మంథని రూరల్, నవంబర్25: ముక్కుపచ్చలారని చిన్నారిపై కామంతో కళ్లు మూసుకుపోయిన యువకుడు అఘాయిత్యానికి పాల్పడిన ఘటన మంథని మండలం లక్ష్మీపూర్ పంచాయతీ పరిధి గుమ్నూరులో చోటు చేసుకుంది. మంథని ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి శుక్రవారం సాయంత్రం రోజుమాదిరిగా ఇంటి బయట ఆడుకునేందుకు వెళ్లిన బాలిక(7)ను రాజ్ కుమార్ తన ఇంట్లోకి తీసుకెళ్లి ఆత్యాచారానికి పాల్పడ్డాడు. ఇంటికి వెళ్లిన బాలిక జరిగిన విషయం తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు బాలికను వైద్య పరీక్షల కోసం దవాఖానకు తరలించారు. నిందితుడినిపై పోలీసులు నిర్భయ కేసు నమోదు చేశారు. అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు.

## 'మంథని ఎంపీపీకి గుణపాఠం తప్పదు'

మంథని,నవంబర్25: అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన మంథని ఎంపీపీ కొండ శంకర్ నోరు అదుపులో పెట్టుకోకుంటే ప్రజల చేతిలో గుణపాఠం తప్పవదని బీఆర్ఎస్ యూత్ మంథని మండల అధ్యక్షుడు కొండ రవీందర్ అన్నారు. మంథని ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడారు. రాజకీయంగా భూస్థాపితమైన కొండ శంకర్‌ను చేరదీసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా, ఎంపీటీసీగా, ఎంపీపీగా చేసి రాజకీయ జీవితాన్ని మళ్లీ ప్రసాదించిన గొప్ప వ్యక్తి పుట్ట మధుకర్ కాదా అని ప్రశ్నించారు. కొండ శంకర్ ఆర్థికంగా చితికిపోయిన సమయంలో పుట్ట మధుకర్ తన సొంత డబ్బులతో బైక్ కొనివ్వడంతో పాటు పిల్లల ఉన్నత చదువుల కోసం ల్యాప్‌టాప్‌లు అందించిన మాట వాస్తవం కాదా అన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అందించిన ఆర్థిక సాయంతో పాటు రాజకీయ లబ్ధి పొంది నేడు ఆయనపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పుట్ట మధూకర్‌తో తిరిగి తాను 15 ఎకరాలు అమ్ముకున్నానని ఎంపీపీ కొండా శంకర్ ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విలోచవరం గ్రామంలో ఊరుకొలుపు చేస్తే రూపాయి సాయం చేయని కొండ శంకర్.. పుట్ట మధు కోసం ఖర్చు చేశారంటే ఎవరూ నమ్మరన్నారు. విలోచవరం గ్రామంలో చెరువుల పక్కన ఉన్న శిఖం భూములను కబ్జా చేశాడని, ఆ భూములను గ్రామంలోని దళితులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కొద్ది రోజుల్లో ఎంపీపీ శంకర్‌తో పాటు కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. యూత్ నాయకులు బడికల సది, ఆరిఫ్, ఇర్ఫాన్, నాంపల్లి దేవయ్య, రవీందర్ రెడ్డి ఉన్నారు.

## మహత్మాగాంధీనగర్ క్వార్టర్లలో చోరీ

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 25 : గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహత్మాగాంధీనగర్‌లో శుక్రవారం రాత్రి ఐదు క్వార్టర్లలో చోరీ జరిగింది. ఈ ఘటనలో రూ. 1. 60 లక్షలు, 18తులాల బంగారం చోరీకి గురైనట్లు టూటౌన్ రెండో సీఐ అఫ్జలొద్దీన్ తెలిపారు. సింగరేణిలో పని చేస్తున్న బొడ్డు రాజేశ్, గుగులోతు రాజునాయక్, తడవేని అనిల్ కుమార్, శివకృష్ణ, పాటి తిరుపతి గాంధీనగర్‌లో నివాసముంటున్నారు. వీరు రాత్రి షిఫ్టుకు విధులకు వెళ్లగా దొంగలు తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. గాంధీనగర్‌లో సుమారు 100 క్వార్టర్లు ఉండగా వేర్వేరు బ్లాకుల్లో ఐదు క్వార్టర్లలో ఒకేసారి చోరీలు జరగడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు. టూటౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చోరీ తీరును పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనం


మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు

జ్యోతినగర్, నవంబర్ 25: ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని రెండో డివిజన్ పీకే రామయ్యకాలనీలో శనివారం లంబాడీ గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను గెలిపించుకుంటామని లంబాడీలు తీర్మాణం చేసుకున్నారు. ఈ సమ్మేళనానికి డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు హాజరయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రమణారెడ్డి, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధికార ప్రతినిధి వీరాలాల్ చౌహాన్, నాయకులు సాధుల రాంబాబు, వీరన్న నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు డాంగి కుమార్‌నాయక్, సేవాలాల్ యూత్ ప్రధాన కార్యదర్శి రమేశ్ నాయక్, కోశాధికారి దేదావత్ రాజేశ్ నాయక్, డాంగి పవన్, దేవేందర్ నాయక్, రాములు నాయక్, దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే భావితరాలకు భవిష్యత్


మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు

ముత్తారం, నవంబర్ 25 : బీఆర్ఎస్‌తోనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని పార్టీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ రవీందర్ రావు, కేశనపల్లిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, ఖమ్మంపల్లిలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు దేవునూరి సతీశ్, తాత స్వప్నబాలు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామగళ్ల మధుకర్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీశైలం, పీఏసీఎస్ డైరెక్టర్లు రాంపెల్లి గోపాల్ రావు, గిరి వీరేందర్, గ్రామశాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, గాజుల శ్రీనివాస్, అల్లం దినేశ్ పాల్గొన్నారు.

## మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ

జ్యోతినగర్, నవంబర్ 25: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మైక్రో అబ్జర్వర్లకు ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో శనివారం అవగాహన శిక్షణ ఏర్పాటు చేశారు. నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు రాజేశ్‌సింగ్ రాణా సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక లోపం తలెత్తిన వెంటనే సంబంధిత సెక్టార్ అధికారికి సమాచారం అందించాలన్నారు. వారి వద్ద అత్యవసర నిమిత్తం అందుబాటులో ఉన్న సీయూబీయూ వీవీప్యాడ్ ఉంటుందని తెలిపారు. సాయంత్రం 5గంటల సమయానికి పోలింగ్ స్టేషన్ కాంపౌండ్ గేట్ మూసివేయాలని, 5గంటలోపు క్యూలో ఉన్న వారు ఓటు వేసే వరకు పోలింగ్ కొనసాగించాలన్నారు. ముందుగా పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించే మాక్ పోలింగ్‌పై సూచనలు ఇచ్చారు. రామగుండం ఆర్వో అరుణశ్రీ, ఏఆర్వో కుమారస్వామి, మైక్రో అబ్జర్వర్లు ఉన్నారు.

## ఎన్నికల సిబ్బందికి పోలింగ్

జ్యోతినగర్, నవంబర్ 25: పోస్టల్ బ్యాలెట్ ఫారం 12తో దరఖాస్తు చేసుకున్న ఎన్నికల సిబ్బందికి శనివారం పోలింగ్ ఏర్పాటు చేశారు. ఎన్టీపీసీ ఈడీసీ ఆడిటోరియంలో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో 272మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు రామగుండం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ తెలిపారు. చివరిగా ఆదివారం పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అబ్సెంట్ ఓటరు ఎమర్జెన్సీ సర్వీస్ (ఏవీఈఎస్) ఉద్యోగులు నలుగురు ఆర్వో కార్యాలయంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## మంథనిలో పోలీసుల కవాతు

మంథని, నవంబర్ 25: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంథనిలో కార్యక్రమాన్ని శనివారం రాత్రి పోలీసులు కవాతు నిర్వహించారు. స్థానిక ఠాణా నుంచి అంబేద్కర్‌చౌక్, చాకలి ఐలమ్మ, గాంధీ చౌక్ ఏరియాల్లో సీఆర్‌పీఎఫ్, మంథని సర్కిల్ పోలీసులు దాదాపు 100 మందితో కవాతు నిర్వహించారు.